## చిరుత సంచారం

నెన్నెల, అక్టోబర్ 27 : కుశ్నపల్లి అటవీ సమీపంలో గల పత్తి చేనుల్లో చిరుత పులి సంచరిస్తుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి వెళ్లి చిరుత అడుగులుగా గుర్తించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

PLOT FOR SALE



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers.
Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# పోరుగడ్డలో ప్రగతి పరుగులు

- పదేళ్లలో జోడేఘాట్ రూపురేఖలు మార్చిన తెలంగాణ ప్రభుత్వం
- నేడు కుమ్రం భీం వర్ధంతి



జోడేఘాట్‌లో ఏర్పాటు చేసిన టెంట్లు

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ) : కుమ్రం భీం పోరుగడ్డ జోడేఘాట్ ప్రగతి బాట పట్టింది. గత పాలకుల పట్టింపులేనితనంతో ఆనవాళ్లు కోల్పోగా, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చెందింది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 2014లో జోడేఘాట్‌లో నిర్వహించిన కుమ్రం భీం వర్ధంతికి ఆయన హాజరై చరిత్ర సృష్టించారు. జోడేఘాట్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని, భీం వారసులను ఆదుకుంటామని పోరుగడ్డ సాక్షిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు. నేడు కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

### జోడేఘాట్‌లో 50 కుటుంబాలు..

జోడేఘాట్.. ఆదివాసీల హక్కుల సాధన కోసం గిరిజనులను ఏకంచేసి.. ఆదివాసీ పోరాట పటిమను ప్రపంచానికి తెలిజేసిన గ్రామం. ఈ గ్రామంలో 50 కుటుంబాలు ఉంటాయి. అందరివి పూరి గుడిసెలే.. ఒక్క పక్కా ఇళ్లు కూడా లేదు. కనీసం తాగేందుకు నీటి కోసం కూడా వాగులపై ఆధారపడాల్సిందే.. ఒక గ్రామానికి వెళ్లాలంటే కాలినడక కూడా నరకంగా అనిపించేలా అస్తవ్యవస్తమైన రోడ్డు ఉండి.. కుమ్రం భీం వర్ధంతికి అధికారులు వెళ్లే వాహనాలు కూడా బురదల్లో చిక్కుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జోడేఘాట్ పరిస్థితి పూర్తిగా మారింది. గ్రామానికి రెండువరుసల రహదారి వేశారు. గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చాయి. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నది. గ్రామానికి నిరంతర విద్యుత్ సౌకర్యం ఏర్పడింది.

### నేడు ఎన్నో వసతులు..

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న జోడేఘాట్ పరిస్థితి... తెలంగాణ వచ్చిన తర్వాత ఉన్న స్థితికి స్పష్టమైన తేడా కనిపిస్తోంది... నాడు గుక్కెడు నీళ్ల కోసం కూడా అనేక ఇబ్బందులు పడిన జోడేఘాట్, దాని పరిసర గ్రామాల గిరిజనులు నేడు తమ ఇంటి వద్దకే వచ్చిన మిషన్ భగీరథ స్వచ్ఛమైన నీటితో దాహం తీర్చుకుంటున్నారు. జోడేఘాట్ పరిసరాల్లోని 12 గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతోంది. హట్టి నుంచి జోడేఘాట్ వరకు నాడు కాలినడక కూడా వెళ్లలేని పరిస్థితి నుంచి.. నేడు రెండు వరుసల బీటీ రోడ్డు సౌకర్యం ఏర్పడింది. అర్ధరాత్రి కూడా గంటలోనే జిల్లా కేంద్రానికి సైతం చేరుకునేలా ప్రయాణం సులభతరమైంది.

### 30 డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు..

నాడు పూరి గుడిసెల్లో ఉన్న జోడేఘాట్ గ్రామ గిరిజనులకు నేడు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరయ్యాయి. గ్రామంలో 50 ఇండ్లు ఉంటే ప్రభుత్వం 30 డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేసింది. దీనిలో 26 నిర్మాణాలు చేపట్టగా వీటిలో కొన్ని పనులు పూర్తయ్యాయి. సమైక్య పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో తెలియని పోరు గ్రామాల ఆదివాసీలు గత పదేళ్లుగా అభివృద్ధి బాటపడుతున్నారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత మొట్టమొదటిసారి సీఎం కేసీఆర్ జోడేఘాట్‌ను సందర్శించిన తర్వాత జోడేఘాట్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. రూ. 25 కోట్లతో గిరిజన మ్యూజియం, స్మారక చిహ్నం, స్మృతి వనం నిర్మాణాలు చేపట్టిన ప్రభుత్వం జోడేఘాట్‌కు తాజాగా రూ. 15 కోట్ల 70 లక్షలతో హట్టి నుంచి జోడేఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మించి జోడేఘాట్‌ను పర్యాటక ప్రాంతంగా మార్చేసింది. జోడేఘాట్ పరిసరాల్లోని 12 ఆదివాసీ గ్రామాల అడవి బిడ్డలకోసం రూ. 2 కోట్ల 95 లక్షలతో చేపట్టిన ఆశ్రమ పాఠశాల నిర్మాణం పూర్తైంది. జోడేఘాట్‌లోలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు, పరిసరాల్లోని 12 గ్రామాలకు ఇంటింటికీ స్వచ్ఛమైన నీటిని ప్రభుత్వం అందిస్తోంది.

### రూ. 15.70 కోట్లతో రెండు వరుసల రోడ్డు..

ఒకప్పుడు కాలినడక కూడా కష్టంగా సాగే జోడేఘాట్ గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 15.70 కోట్లతో రెండు వరుసల రహదారి నిర్మించింది. గతంలో మండల కేంద్రానికి కాలినడక, ఎడ్ల బండ్లపైనే వెళ్తూ ఇంతకాలం అష్ట కష్టా లు పడ్డ గిరిజనులు ఇప్పుడు నిమిషాల వ్యవధిలోనే మండలకేంద్రానికి చేరుకోగలుగుతున్నారు.. ఏ అర్ధరాత్రి అయినా ఆసుపత్రికి వెళ్లే అవసరమొచ్చిందటే ఒక్క ఫోన్‌కాల్‌తో అంబులెన్స్ వచ్చి దవాఖానకు తీసుకెళ్తోంది..

### జల్ జంగల్ జమీన్ నినాదంతో..

జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీలను ఏకం చేసి అడవిపై హక్కుల కోసం పోరాటం చేసిన కుమ్రం భీం ఆశయాలను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చింది. ఆసిఫాబాద్ జిల్లాలోని 11,753 మంది రైతులకు 47,130 ఎకరాల పోడు భూములకు పట్టాలను పంపిణీచేసింది. తరతరాలుగా అభద్రతా భావంతో పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీ రైతులకు ప్రభుత్వం పట్టాలను అందించడంతో ఆ భూములపై ఆదివాసులకు సర్వహక్కులు కలిగాయి. అంతేగాకుండా రైతుబంధు, రైతుబీమాతో పాటు వ్యవసాయ అభివృద్ధికి అందిస్తున్న అన్ని పథకాలను ఆదివాసులు పొందగలుగుతున్నారు.

### శివగూడ కొలాంలకు మోడల్ ఇళ్లు

జోడేఘాట్ పరిసరాల్లోని శివగూడ గ్రామంలో మొత్తం 13 కొలాం గిరిజన కుటుంబాలు ఉండగా, అందరికీ ఈ ఆధునిక మోడల్ ఇండ్లను ప్రభుత్వం నిర్మించింది. ఒక్కొక్క ఇంటిని రూ. 3 లక్షల ఖర్చుతో లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఈ కాలనీని నిర్మించింది. దాదాపు 20 ఏళ్ల వరకు మన్నికగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకొని నిర్మించారు. నాణ్యతా ప్రమాణాలు గల ప్రత్యేకమైన ప్లైవుడ్‌తో గోడలు, పైకప్పుని రేకులతో నిర్మించారు. ఇంటిలోపల ఆకర్షణీమైన టైల్స్ వేశారు. ఇంట్లో కరెంట్, లైట్లు, ఫ్యాన్లు అన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. ఒకప్పుడు పూరి గుడిసెల్లో నివసిస్తూ... వానకు తడుస్తూ ఎండకు ఎండిన కొలాం గిరిజనులు ప్రభుత్వం తమకు నిర్మించిన ఆధునిక ఇండ్లల్లో నివసిస్తుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### బాబేఝురికి సోలార్ వెలుగులు

జోడేఘాట్‌కు వెళ్లే దారిలో బాబేఝురి గ్రామం ఉంది. ఈ కొలాం గ్రామం దాదాపు నాలుగేళ్ల క్రితం ఏర్పడింది. అప్పటి నుంచి ఈ గ్రామానికి కరెంట్ లేదు.. విద్యుత్ వసతి కల్పించేందుకు ఆ శాఖ అధికారులు ప్రయత్నించినప్పటికీ కొన్ని కారణాల వలన సాధ్యం కాలేదు. అయితే శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ సౌకర్యం కల్పించే వరకు ఎలాగైన వీరికి వెలుగులు కల్పించాలని అధికారులు భావించారు. దీంతో ఐటీడీఏ సహకారంతో ప్రత్యేకంగా సీసీడీపీ నిధులతో సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసి మోడల్ విలేజ్‌గా చేయాలనుకున్నారు. దీంతో ఒక్కొక్క ఇంటికి రూ. 70 వేలు ఖర్చుచేసి సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. 12 కొలాం గిరిజన కుటుంబాలకు దాదాపు రూ. 8. 40 లక్షలతో సోలార్ సౌకర్యాన్ని కల్పించారు. రాత్రి ఈ గ్రామం మీదుగా వెళ్తుంటే చిమ్మ చీకట్లో నిండు వెన్నెల్లో ఈ గ్రామం వెలుగిపోతూ కనిపిస్తుంది.

### నేడు కుమ్రం భీం 83 వ వర్ధంతి

కెరమెరి, అక్టోబర్ 27న : మండలంలోని జోడేఘాట్‌లో కుమ్రం భీం 83వ వర్ధంతిని ఆదివాసీలు సాంప్రదాయబద్ధంగా శనివారం నిర్వహించనున్నారు. ఎన్నికల కోడ్ ఉండడంతో యేటా వర్ధంతి నాడు నిర్వహించే గిరిజన దర్బార్ రద్దు చేశారు. కానీ ఆదివాసులు వేడుకలను నిర్వహించుకునేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వచ్చేవారికి భోజన వసతితో పాటు ఇతర సదుపాయాలు కల్పించారు.

### సంప్రదాయబద్ధంగా అవ్వల్ పేన్ పూజ

మండలంలోని జోడేఘాట్‌లో ఆదివాసులు శుక్రవారం రాత్రి సంప్రదాయబద్ధంగా అవ్వల్ పేన్ పూజలు చేశారు. గ్రామానికి రక్షణగా నిలిచే పోచమ్మతల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకునేందుకు, సంప్రదాయ వాయిద్యాలతో భీం వారసులు ఊరేగింపుగా తరలివచ్చారు. భీం స్మృతి చిహ్నం చుట్టూ ప్రదక్షిణలు చేసి, నేరుగా అవ్వల్ పేన్ వద్దకు చేరుకున్నారు. భీం మనుమడు కుమ్రం సోనేరావ్ ఆధ్వర్యంలో ఆదివాసులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి గొర్రె, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్కడే వంటలు వండి సహపంక్తి భోజనం చేశారు.

### నేడు విద్యా సంస్థలకు సెలవు

ఆసిఫాబాద్, అక్టోబర్ 27 : కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు శనివారం సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ బోర్కడే హేమంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి బదులు నవంబర్ 11న రెండో శనివారం పని దినంగా పరిగణించి విద్యా సంస్థలు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, ఇతర అధికారులతో సమీక్ష




నస్పూర్ : సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నస్పూర్/సీసీసీ నస్పూర్/, ఆసిఫాబాద్ అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. నస్పూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్‌తో కలిసి మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, సీపీ, అదనపు కలెక్టర్లు, ఎస్పీలు, డీసీపీలు, ఎన్నికల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 30 వరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదు, పో లింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. నవంబర్ 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతుందని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5 వరకు అమల్లో ఉంటాయన్నారు. అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ పూర్తిగా పరిశీలించాలని, సరిగ్గా నింపకుంటే సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచా రం అందించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో పరిశీలన బృందాల అధికారులు తమకు కేటయించిన విధులను ఎలాంటి పక్షపాతం లేకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సువిధి యాప్‌ను నిరంతరం పరిశీలించాలని, ఎన్నికలకు సంబంధించిన నివేదికలను ప్రతిరోజూ సమర్పించాలని ఆదేశించారు. దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, లైటింగ్, ర్యాంపు, మూత్రశాలలు , తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఆధారాలు లేని మద్యం, నగదు, ఇతర ప్రలోభ సామగ్రి లభిస్తే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. అనంతరం జిల్లాల వారీగా ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సింగరేణి అతిథి గృహం వద్ద గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో 'నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో కొనసాగుతున్న కళాజాత కార్యక్రమంలో పాల్గొని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నోడల్, ఎన్నికల విభాగం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.